| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం | | | సంగీతం | : కె. రామాచారి |

# 102. ఎన్నెన్ని

ప ॥ ఎన్నెన్ని రాగాలో, ఏ మధుర గీతాలో
మనసంత పులకించి, మైమరచి విహరించి
నీ దరిని చేరిన ఈ వేళలో ॥ ఎన్నెన్ని ॥

చ ॥1 తనువంత వలపులై తొలికిరణపు తళుకులై
తడిసిన తొలకరి జల్లుల మెరిసిన ముత్యాలై
కనులతొ రాసిన జాబులు చదివిన నీ చూపులు
నిలువున నామేనుతాకిన ఈ తరుణలో ॥ ఎన్నెన్ని ॥

చ ॥2 మనసంత మధురిమై, విరిసిన సుమ గంధమై
కలలై, అలలై, కదిలే సుమధుర భావనలై
నా మది చేరిన ఊసులు, వీడని నీ ఊహలు
నిజమై, వరమై సాగిన ఈవేళలో ॥ ఎన్నెన్ని ॥